NAMASTHETELANGAANA.COM ePaper

Published on **08 Dec-2013** Image View Comment Print Email SHARE



- సమ
- తెల
- అత్య
- విద
- డిసె

ప్రభ
ఇంటర
స్టాళ్లన్నీ
ఇంటర
చెప్పార
విశిష్టత
ఎన్ని ష
కంప్యూ
ఆపనిల
న్యత.
ప్రపంచ

సండే స్పెషల్
SUNDAY SPECIAL

# విజ్ఞాన వికీపీడియ

సిటీబ్యూరో, టీ మీడియా :

అగ్గిపుల్ల.. సబ్బుబిల్ల.. కుక్క పిల్ల కాదేది కవితనర్హం అన్నట్లు ... వికీపీడియాలో సైతం అన్ని విషయాలను పొందుపర్చడానికి అవకాశం ఉంది. సమాచారం, చరిత్ర, విషయ పరిజ్ఞానం.. ఏదైనా ఒక్క క్లిక్ చేస్తే చాలు పేజీల కొద్ది సమాచారం క్షణాల్లో ముందుంచుతోంది. ఇంటర్నెట్ పరిచయం ఉన్నవారెవైనా నేడు వికీపీడియానే ఎంచుకుంటున్నారు. ఆంగ్లభాషలో అత్యంత ప్రజాదరణ పొందిన ఈ సాంకేతిక పరిజ్ఞానం అన్ని భాషల్లో అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం తెలుగు భాషలో సుపరిచితమవుతోంది.

## తెలుగులో 2003 నుంచి..

వికీపీడియా 2001లో ఆంగ్లభాషలో ప్రారంభం కాగా దీని స్ఫూర్తితోనే 2003లో తెలుగు వికీపీడియా ప్రారంభమైంది. 10 సంవత్సరాలుగా చదువరులకు, సమాచార గ్రహీతలకు విశేషంగా సేవలందిస్తోంది. వికీపీడియాను 2001లో ఆంగ్లభాషలో వికీపీడియాను జిమ్మీ వేల్స్, లారీ సాంగేర్‌లు ప్రారంభించారు. అత్యంత ప్రజాదరణ పొందిన వెబ్‌సైట్లలో ఇది 5వ స్థానాన్ని సొంతం చేసుకుంది. తెలుగు వికీపీడియా డిసెంబర్ 10, 2003లో ప్రారంభమైంది. ఈ డిసెంబర్ 10తో దశాబ్ద కాలాన్ని పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భంగా తెలుగు వికీపీడియాపై ప్రత్యేక కథనం...

అనుకున్న స్పందన రాకపోవడంతో ప్రారంభంలో తెలుగు వికీపీడియా నిర్వహణపై సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ వెబ్‌సైట్లో 2004 ఆగస్టు వరకు ఒక్క వ్యాసం కుడా నమోదు కాలేదు. తర్వాత క్రమంలో వెన్న నాగార్జున దీని ప్రచార బాధ్యతను సీరియస్‌గా తీసుకున్నారు. ఈ పేజీల్లో 'ఊరగాయ' వ్యాసం మొదటుగా పొందుపరిచారు. కవి సార్వభౌమ శ్రీనాథుని పద్యాలు, శ్రీకృష్ణదేవరాయ అముక్త మాల్యదలోని ఊరగాయ రుచులను రంగరించి ఈ వ్యాసాన్ని జతపర్చారు. నవంబర్ 14, 2005లో 'గోదావరి'తో వ్యాసాల పరంపర అప్రహతీతంగా కొనసాగింది. 2006 మే నాటికి 3300గా ఉన్న వ్యాసాల సంఖ్య 2006 చివరి నాటికి 6 వేల వ్యాసాలకు చేరాయి. ప్రస్తుతం తెలుగు వికీపీడియాలో 54,500 వ్యాసాలు అందుబాటులో ఉన్నాయి.



## మన వారికి తెలిసింది కొంతే..

డిం
కి
ప్ర
రిం
తెలుగు

